క్లుప్తంగా...

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

ఉప్పల్: ఉప్పల్ ప్రధాన రహదారిపై రోడ్డు వెడల్పు పనుల కారణంగా బుధవారం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. 33/11కేవీల పరిధిలోని బోడుప్పల్, ఆదర్శనగర్, ఘట్‌కేసర్, ఉప్పల్, సిటిఎఫ్‌డి ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఉప్పల్ మెయిన్ రోడ్డు, ఆదర్శనగర్, కావేరి నగర్, కుమ్మరి బస్తీ, శ్రీనగర్ కాలనీ, బీరప్పగడ్డ, టీఎక్స్ హాస్పిటల్, లక్ష్మారెడ్డి కాలనీ, హనుమసాయినగర్, విజయపురి కాలనీ, ఉప్పల్ మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

నేడు ఉప్పల్‌లో మహిళా పోలీస్‌స్టేషన్ ప్రారంభం

ఉప్పల్: ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఉప్పల్‌లో మహిళా పోలీస్‌స్టేషన్‌ను బుధవారం రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, జిల్లా మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి డీజీపీ అంజనీకుమార్, రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి హాజరవుతారు.

బీఎల్‌ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న బీఎల్‌ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు

కుషాయిగూడ: మీర్‌పేట–హెచ్‌బీకాలనీకి చెందిన సురేష్ ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఉరి వేసుకొని మృతిచెందగా విషయం తెలుసుకున్న బీఎల్‌ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి మంగళవారం సురేష్ కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో రామకృష్ణ, శివ, సత్యనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జగన్నాథ స్వామి రథయాత్ర



అల్వాల్: టెంపుల్ అల్వాల్‌లో జగన్నాథ స్వామి రథయాత్ర మంగళవారం కనుల పండువగా సాగింది. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఈసీనగర్‌లో గ్యాస్ సిలిండర్ లీక్

తృటిలో తప్పిన ప్రమాదం

కుషాయిగూడ: ప్రమాదవశాత్తు ఇంట్లో గ్యాస్ లీకై తృటిలో ప్రమాదం తప్పిన ఘటన మంగళవారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చర్లపల్లి ఈసీనగర్‌లో చోటుచేసుకుంది. వివరాలు.. ఈసీనగర్‌కు చెందిన వినోద్‌కుమార్ పెయింటర్. మంగళవారం ఇంట్లో కిచెన్ నుంచి వస్తున్న గ్యాస్ వాసనను గమనించిన ఆయన లోనికి వెళ్లగా ఇంట్లో వెలుగుతున్న బల్బు పేలి మంటలు అంటుకున్నాయి. మంటలను అదుపు చేసే క్రమంలో స్వల్పంగా గాయపడ్డాడు. అతడిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. చర్లపల్లి ఫైర్ స్టేషన్ అధికారులు ఘటన స్థలానికి చేరుకోగా అప్పటికే మంటలు అదుపులోకి రావడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.

నియామకం

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో జవహర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా దోయ శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులుగా నందిమల్ల సుమన్‌ను నియమించి నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ వేణు, కిరణ్, యువజన నాయకులు వినయ్‌కుమార్, సీనియర్ నాయకులు సదానంద్, దనమ్మ, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ లత, రేసు లక్ష్మీ, సరిత, నాయకులు రాజు యాదవ్, మిట్టు, సాయి, అనిల్, రవి, గండి సునీత, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

మేడ్చల్‌రూరల్: మండలంలోని రాజబొల్లారం గ్రామంలో మంగళవారం సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ సమేత సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయాలన్ని అందంగా ముస్తాబు చేసి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.

లక్ష్యం 176

35 పాఠశాలల్లోనే పూర్తయిన పనులు

- అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని హామీ
- కనీసం సగం వరకు కూడా పూర్తికాని వైనం
- నెలలో పూర్తి చేస్తామంటున్న విద్యాశాఖ
- బిల్లుల చెల్లింపు జాప్యంతో సాగుతున్న పనులు
- ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు నిరాశే..



సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ‘మన ఊరు–మన బడి’ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్కూళ్లను కార్పొరేటుకు దీటుగా తీర్చిదిద్దాలనేది లక్ష్యం.. అనుకున్న స్థాయిలో పురోగతి లేకపోవడంతో నిరాశే ఎదురవుతోంది. నూతన విద్యా సంవత్సరంలో కొత్త హంగులతో పాఠశాలలు ముస్తాబవుతాయని భావించినా.. ఆశలు అడియాసలయ్యాయి. దీంతో సమస్యల మధ్యే విద్యార్థులు చదువులు కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో మన ఊరు.. మన బడి పథకం కింద మొదటి విడతగా 176 పాఠశాలలు ఎంపిక చేశారు. అవసరం ఉన్నచోట భవనాలు, అదనపు గదులు, డైనింగ్ హాళ్లు, మూత్రశాలలు, ప్రహరీల నిర్మాణాలు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి వసతి, రంగులు వేయడం తదితర పనులు, మరమ్మతులు చేపట్టాల్సి ఉంది.

అవస్థల మధ్యే చదువులు..

ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దాలని, దశలవారీగా పనులు చేపట్టాలని నిర్ణయించినా మొదటి దశ పనులు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. దాదాపు ఏడాది క్రితమే పనులు చేపట్టినా.. ఇప్పటికీ పూర్తికాకపోవడం శోచనీయం. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని పనులు చేపడతారని భావించినా పూర్తి చేయలేకపోయారు.

పనులు వేసవి సెలవుల్లోగా పూర్తి చేయాలని గడువు పెట్టుకున్నారు. కానీ ఇప్పటి వరకు మన ఊరు–మన బడి కింద 35 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. మిగతా పాఠశాలల్లో వివిధ స్థాయిల్లో పనులు కొనసాగుతూనే ఉన్నా.. నెల రోజుల వ్యవధిలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా విద్యాశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

మండలానికి రెండింటి చొప్పున..

మన ఊరు–మనబడి కార్యక్రమం కింద మొదటి ప్రాధాన్యతగా మండలానికి రెండు ప్రభుత్వ పాఠశాలలు చొప్పున 15 మండలాల్లో 30 పాఠశాలల్లో పనులు పూర్తి చేశారు. ఇటీవల మరో 5 పాఠశాలల్లో కూడా పనులు పూర్తయ్యాయి. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతోనే పనులు సకాలంలో పూర్తికావడం లేదని చెబుతున్నారు. కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తయ్యే అవకాశం లేకపోవడంతో ఈ ఏడాది కూడా అసౌకర్యాల మధ్య విద్యార్థులు చదువు కొనసాగించాల్సిన పరిస్థితి.

పనులు పూర్తి చేయిస్తాం..

మన ఊరు– మన బడి కింద ఎంపికైన పాఠశాలల్లో పనులు పూర్తి చేయిస్తాం. ఇప్పటి వరకు పనులు పూర్తయిన 35 పాఠశాలలను ప్రారంభించాం. మిగతా పాఠశాలల్లో వివిధ దశల్లో ఉన్నాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు పనులను త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం.
– ఐ.విజయకుమారి, డీఈఓ, మేడ్చల్ జిల్లా.

మౌలిక వసతుల కల్పనకు కృషి


కౌకూర్‌లో విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు


మహిళకు బీఆర్‌ఎస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు
- శ్రీనివాసనగర్‌లో నీరు నిల్వకుండా..
- రూ.78 లక్షలతో అంతర్గత రోడ్లు
- త్వరగా పూర్తి చేయాలని ఆదేశం

అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు అన్నారు. అల్వాల్ డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్‌లో రూ.78 లక్షలతో నిర్మించ తలపెట్టిన అంతర్గత రోడ్ల నిర్మాణ పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాసనగర్ లోతట్టు ప్రాంతంలో నీరు నిల్వకుండా సీసీ రోడ్డు వేస్తున్నారని, త్వరలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రజల మద్దతు బీఆర్‌ఎస్‌కే..

మల్కాజిగిరి: ప్రజల మద్దతు బీఆర్‌ఎస్‌కే ఉందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు అన్నారు. మంగళవారం ఓల్డ్ నేరెడ్‌మెట్ రాంబ్రహ్మనగర్ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా బంటి సాయి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సీఐ నాగరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్‌గౌడ్, శ్యామ్, ప్రభాకర్, నవీన్, విజయలక్ష్మి, పార్వతమ్మ, పద్మ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గంలో మంగళవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కౌకూర్ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.

నేడు వైభవంగా ఆధ్యాత్మిక దినోత్సవం

జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్



సాక్షి, మేడ్చల్ జిల్లా: రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా వైభవంగా నిర్వహించేలా అధికారులు అవసరమైన కార్యాచరణతో ముందుకెళ్లాలని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ ఆదేశించారు. జిల్లాలోని దేవాలయాలు, మసీదులు, చర్చిలతో పాటు ఇతర ప్రార్థనా మందిరాలను అందంగా అలంకరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో జరిగే వేడుకల్లో మంత్రి మల్లారెడ్డి పాల్గొంటారన్నారు.

అభివృద్ధే లక్ష్యం

బోడుప్పల్: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ ఈస్ట్ హనుమాన్‌నగర్‌లో మంగళవారం కార్పొరేటర్ పులకండ్ల హేమలతజంగారెడ్డి డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పులకండ్ల జంగారెడ్డి, డివిజన్ అధ్యక్షులు తిరునగరి ప్రమోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మొగుళ్ల రవికాంత్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజేష్‌నాయక్, కాంట్రాక్టర్ కొమరయ్య, స్థానికులు రమేష్, నరేంద్రకుమార్, తిరుపతిరెడ్డి, రాంచందర్, శ్రీనాథ్, బిచ్చునాయక్, గాంధీ, హరి పాల్గొన్నారు.


డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ హేమలత

జన్మదినం సందర్భంగా నోట్‌బుక్స్ పంపిణీ

ఉప్పల్: రిషిక్ ఎస్టేట్స్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీ చైర్మన్ సురేష్ నాయుడు తన పుట్టిన రోజు వేడుకలను ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకున్నాడు. విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. ప్రతి సంవత్సరం తన జన్మదిన వేడుకలను పేద విద్యార్థుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యా దినోత్సవాలా..?

మేడ్చల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ విద్యా దినోత్సవాన్ని నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ సభ్యుడు గోదా అరుణ్‌కుమార్ యాదవ్ అన్నారు. మేడ్చల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువు కోసం ఎంతో ఉపయోగపడే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పూర్తిగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు. రీయింబర్స్‌మెంట్ కింద రూ.5 వేల కోట్ల బకాయిలు ఉన్నా వాటిని విడుదల చేయడం లేదన్నారు. పేద విద్యార్థుల చదవుల కోసం ఆలోచనలు మానేసి సంబరాలు చేయడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.

విద్యా దినోత్సవమా.. బీఆర్‌ఎస్ ఉత్సవమా..?

విద్యా దినోత్సవాన్ని బహిష్కరించిన కార్పొరేటర్

కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో నిర్వహించిన విద్యాదినోత్సవాలకు ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి నిరసన వ్యక్తం చేస్తూ కార్యక్రమం నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని డాక్టర్ హోమిజే బాబా ఫంక్షన్ హాలులో నిర్వహించిన విద్యా దినోత్సవం సందర్భంగా హాలు బయట నుంచి లోపలి వరకు కేవలం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల ఫొటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, ఇది బీఆర్‌ఎస్ ఉత్సవంలా తయారైందని విమర్శించారు. అధికారికంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో డివిజన్ కార్పొరేటర్ అయిన తన ఫొటో పెట్టకపోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు దశాబ్ది ఉత్సవాల పేరుతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని ఆరోపించారు.

పెద్ద చెరువు ముంపు ప్రాంతాల్లో చర్యలు ఏవీ..?

ముంపు కాలనీల్లో పర్యటించిన పరమేశ్వర్‌రెడ్డి


రవీంద్రనగర్ కాలనీలో పర్యటిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ రామంతాపూర్ పెద్ద చెరువు పరిధిలోని రవీంద్రనగర్, సాయికృష్ణ నగర్ ముంపు కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భరోసా యాత్ర నిర్వహించారు. కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి హాజరై కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామంతాపూర్ చెరువు పరిధిలోని కాలనీలు ముంపునకు గురైనప్పుడు కాలనీవాసులకు సౌకర్యాలు కల్పించడంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ముంపు సమయంలో స్థానిక ఎమ్మెల్యేతో పాటు అధికారులు బోట్లలో తిరిగారే తప్పా.. సమస్య పరిష్కారం కాలేదని ఆయన ఆరోపించారు. మళ్లీ వర్షాకాలం సమీపిస్తుండటంతో ఇప్పటికీ పనులు పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే హబ్సిగూడ డివిజన్‌లోనే ఉంటూ డివిజన్ అభివృద్ధికి నోచుకోకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హబ్సిగూడ అధ్యక్షుడు కాలేరు జైనవీన్, పీసీసీ ప్రతినిధులు మేకల శివారెడ్డి, తౌఫిక్, పసూల ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఆగిరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, కృష్ణ ముదిరాజ్, గిరిబాబు, రఘుపతిరెడ్డి, మురళీగౌడ్, లక్ష్మారెడ్డి, లూకాస్, శేఖర్‌గౌడ్, ఆగంరెడ్డి, జలీల్ పాషా, అరుణ్, బాలయ్య, ఉపేందర్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, బాబురావు, ధర్మేంద్రనాయక్, సాల్మన్‌బాబు, కృష్ణనాయక్, సంపత్, రాజు, షబ్బీర్, సంపత్, విజయ్, రాజు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు


రామంతాపూర్ పెద్ద చెరువు వద్ద మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి(ఫైల్)

హబ్సిగూడ: ఉప్పల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి కొంతమంది కాంగ్రెస్ నాయకులు రామంతాపూర్ పెద్ద చెరువుపై రాద్ధాంతం చేస్తున్నారని బీఆర్‌ఎస్ రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎండీ ముస్తాక్ ఆరోపించారు. నాలుగు సంవత్సరాల నుంచి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి రామంతాపూర్ పెద్ద చెరువు అభివృద్ధికి రూ.10.34 కోట్లు మంత్రి కేటీఆర్‌తో మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డిదే అన్నారు. వ్యక్తిగత విషయాలపై విమర్శించడం సరికాదని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ముంపు సమయంలో మంత్రి కేటీఆర్ సైతం చెరువును సందర్శించి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకోవాలన్నారు.

ఘనంగా విద్యా దినోత్సవం


కాప్రాలో విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ స్వర్ణరాజ్


రామంతాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో 10 సంఖ్య ఆకారంలో విద్యార్థులు

కాప్రా: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కాప్రా డివిజన్ గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్, ఎంఈవో శశిధర్‌తో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు. కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సుడుగు మహేందర్‌రెడ్డి, గిల్బర్ట్, కిరణ్‌కుమార్‌రెడ్డి, బద్రుద్దీన్, రవీందర్‌రెడ్డి, పాండుగౌడ్, కొండల్‌రెడ్డి, ప్రసాద్‌గౌడ్, శ్రావణ్‌రెడ్డి, మహేష్, సోమ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని హోమిజే బాబా ఫంక్షన్ హాల్‌లో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఏఎస్‌రావునగర్‌లో..

ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని హోమిజే బాబా ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. కమలానగర్, జైజవాన్ కాలనీలో ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు.

నెహ్రూనగర్ ప్రభుత్వ పాఠశాలలో..

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, ఎంఈవో శశిధర్‌తో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు. హెచ్‌బీకాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సుధాకర్, రఘుపతిరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, దుర్గయ్య, రవీందర్‌రెడ్డి, ప్రసాద్‌గౌడ్, శ్రావణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


మల్లాపూర్‌లో నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

నాచారంలో..

నాచారం డివిజన్‌లోని మైనార్టీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్, ప్రిన్సిపల్ సౌజన్యతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. నాయకులు సుధాకర్, సాయిజెన్‌శేఖర్, ముత్యంరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మారయ్య, అంజి, శ్రీరామ్ సత్యనారాయణ; బుచ్చన్నగౌడ్, రఫీక్, రామకృష్ణ, అశోక్, విట్టల్‌యాదవ్, కరుణాకర్ తదతరులు పాల్గొన్నారు.

విద్యతోనే వికాసం..

ఉప్పల్: చిలుకానగర్ మండల పరిషత్ పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉర్దూ మీడియం, తెలుగు మీడియం స్కూల్‌లో లైబ్రరీ గదిని ప్రారంభించారు. బీఆర్‌ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


బోడుప్పల్‌లో విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి

జెడ్పీహెచ్‌ఎస్‌లో స్కూల్‌లో..

రామంతాపూర్: జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులు 10 సంఖ్య ఆకారంలో నిలబడి ఆకట్టుకున్నారు. కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

చర్లపల్లి డివిజన్ పరిధిలో..

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ, చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి హాజరై జెండా ఎగురవేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారెడ్డి, శోభారాణి, వినయ్‌కుమార్, నందిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్‌బీకాలనీలో..

మీర్‌పేట–హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి హాజరై విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు.

డిజిటల్ టీవీల ఆవిష్కరణ

బోడుప్పల్: బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యా దినోత్సవం సందర్భంగా మేయర్ సామల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ, బీఆర్‌ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి చేతులమీదుగా డిజిటల్ టీవీలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, టెక్నీప్ ఎఫ్ఎంసీ మేనేజర్ సుజాత, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.


చిలుకానగర్ స్కూల్‌లో యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, బన్నాల ప్రవీణ్


చర్లపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి, విద్యార్థులు


హెచ్‌బీకాలనీలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్